



# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం ఫిబ్రవరి 09 , 2024 — 10 పేజీలు


## పునరావాసితులకు విద్యతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తాం

### - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కడెం,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం కొత్త మద్దిపడగలో నిర్మించిన పునరావాస (రిలోకేషన్) ఇళ్ళను గురువారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.డ్రైనేజ్, రహదారి, మిషన్ భగీరథ నీరు, విద్యుత్, తదితర అంశాలపై జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు.వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 అటవీ హక్కుల చట్టం సెక్షన్ 4 నిబంధనలకు అనుగుణంగా కడెం మండలం లోని మైసంపెట్, రాంపూర్ గ్రామాలను తరలించడం కోసం గురువారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ జిల్లా అటవీ శాఖ అధికారి రామకిషన్ తో కలసి రిలోకేషన్ మద్ది పడగ లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ రాంపూర్, మైసంపెట్ గ్రామాల తరలింపు కోసం కొత్త మద్దిపడగ గ్రామంలో నూతనంగా నిర్మించిన 94 ఇంటి నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని, వివిధ రకాల అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.స్వచ్ఛంద పునరావాసం కోసం చేపట్టిన పనుల పురోగతి, అటవీ హక్కుల చట్టం ప్రకారం కమిటి నిర్ధారించడం జరుగుతుందని అన్నారు.రాంపూర్, మైశంపెట్ గ్రామాల్లో ఉన్న పాఠశాలలను మద్దిపడగకు తరలించాలని గ్రామస్థులు కోరగా, జిల్లా పాలనాధికారి స్పందించి గ్రామల తరలింపు తో పాటు, పాఠశాలలను కూడా తరలించాలని ఐటిడిఏ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు,ఈఈపిఆర్ శంకరయ్య,సిఇఓ.సుధీర్,డిఆర్డిఓ.విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్ :**

వేసవికాలం సమీపిస్తున్నందున మున్సిపాలిటీల పరిధిలో త్రాగునీటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యచరణ రూపొందించుకొని నీరందించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్తో కలిసి జిల్లాలోని 7 మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో ఇంజనీరింగ్, మున్సిపల్ కమీషనర్లు కార్యచరణ ప్రకారం ప్రణాళికబద్ధంగా త్రాగునీటిని సరఫరా చేయాలని అన్నారు.మున్సిపాలిటీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఆస్తి పన్ను, ఇతర పన్నులు 100 శాతం వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల, క్యాతన్పల్లి, మందమర్రి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, నస్పూర్,చెన్నూర్ మున్సిపల్ కమీషనర్లతో ఆయా మున్సిపాలిటీల వారిగా నీటి ఎద్దడి, లీకేజీలు, పైప్లైన్లు, ఓవర్హెడ్ ట్యాంకులు,విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సమీక్షతో పాటు పలు సూచనలు, సలహాలు చేశారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కారం దిశగా ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం అందించడంతో పాటు సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో వివిధ పథకాల కొరకు, సమస్యల పరిష్కారం కొరకు అందిన దరఖాస్తులలో గ్యాస్ కనెక్షన్ల కొరకు ఈ నెల 9, 10 తేదీలలో పూర్తి చేసేందుకు తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని, రిజిస్టర్లో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని, క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి వివరాలు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో అధికారులు, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో సమస్యలను గుర్తించాలని, వేసవిలో త్రాగునీటి కొరత సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వచ్చే వారంలో సమావేశం ఉంటుందని, ఆయా మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సమస్యలు, పురోగతి చర్యలపై పూర్తి నివేదికతో హాజరు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

### - నిర్మల్ డి ఈ ఓ రవీందర్ రెడ్డి



**సోన్, ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

రాబోయే పదవ తరగతి పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని నిర్మల్ డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు. జిల్లాలో 45 రోజుల పదవ తరగతి పరీక్షల సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా గురువారం పదవ తరగతి కి నిర్వహిస్తున్న గణితం ప్రత్యేక పరీక్షల నిర్వహణ ను జిల్లా విద్యాశాఖాధీకారి డా. ఏ. రవీందర్ రెడ్డి సిద్దులకుంట, పాక్ పట్ల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలను సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు 100% హాజరు కావాలని, ఇవ్వబడిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికా ప్రకారం పరీక్షలకు సంశిద్ధం కావాలని సూచించారు. పదవ తరగతి కి నిర్వహిస్తున్న గణితం పరీక్ష ను రాస్తున్న విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు చదువే పునాది అని, పదవ తరగతి అనేది వారి భవిష్యత్తులో ఇంకా కీలకమని గుర్తు చేశారు. కావున పదవ తరగతి విద్యార్థులు చక్కగా ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివి, మంచి మార్కులతో 100% ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే విషయాలన్ని శ్రద్ధగా విని, కఠిన అంశాలను ఎక్కువగా అభ్యాసం చేసి, అభ్యాస దీపికలను చక్కగా సాధన చేసి మంచి ఫలితాలను సాధించాలన్నారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పరిచి, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక ప్రణాళికను అమలు పరచాలని, లక్ష్య కార్యక్రమాలను చక్కగా నిర్వహించాలని, విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన తాజా పోషకాహారములను మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దులకుంట, పాక్ పట్ల ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, వెంకన్న మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు, వైపరీత్యాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలి

## ❖ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్







**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి08, సూర్య మేజర్ న్యూస్ :**

అగ్ని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల



ప్రతిస్పందన బృందం 10వ బెటాలియన్ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, 10వ బెటాలియన్- విజయవాడ ఇన్స్పెక్టర్ బిటన్ సింగ్, జిల్లా సంక్షేమాధికారి కె.చిన్నయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. అజయ్కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా గ్యాస్ సిలిండర్ను మంటలు వచ్చినప్పుడు ఆర్పేందుకు, వరదలు సంభవించినప్పుడు చేపట్టవలసిన ముందు జాగ్రత్తలపై వివరించారు. జాతీయ విపత్తుల ప్రతిస్పందన బృందం ప్రతినిధులు 10 రోజులుగా జిల్లా వ్యాప్తంగా అప్రమత్తత చర్యలు, పాటించవలసిన పద్ధతులు, జాగ్రత్తలపై వివరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో భారీ వర్షాల కారణంగా మంచిర్యాల పట్టణంలో వరదలు సంభవించి ముంపుకు గురైన సమయంలో ఆత్మరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. వ్యక్తులు హఠాత్తుగా గుండెపోటుకు గురై క్రింద పడిపోయినప్పుడు సి.పి.ఆర్. చేయడం ప్రాణాలు కాపాడవచ్చని, ప్రతి ఒక్కరు సి.పి.ఆర్. పద్ధతిని తెలిసి ఉండాలని మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. భూకంపాలు వచ్చినప్పుడు, పిడుగుపాటుకు గురైనప్పుడు కంగారు పడకుండా రక్షణ ప్రాంతాలకు చేరుకోవడంపై తెలియజేశారు. విపత్తుల సమయంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రమాదంలో ఉన్న వారికి సహాయం అందించాలని అన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బెటాలియన్ ప్రతినిధులు గ్యాస్ సిలిండర్ ద్వారా అకస్మాత్తుగా మంటలు వ్యాపించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2023-24 ఆర్థిక సంవత్సర వార్షిక నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి

## - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆల్విన్

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా, సీసీసీ లో ని సింగరేణి గెస్ట్ హౌస్ లో డైరెక్టర్ కోల్ మూమెంట్ డాక్టర్ ఆల్విన్, ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి , బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రవి ప్రసాద్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, బొగ్గు ఉత్పత్తి, రవాణా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ డాక్టర్ ఆల్విన్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సర వార్షిక నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని,శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి, ఏరియాలు తప్పనిసరిగా సాధించాలని, దానికి కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేయాలని సూచించారు. రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సరిపడు బొగ్గు నిల్వలను ఉంచుకోవాలని సూచించారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించవలసిన లక్ష్యాలకు ప్రణాళికలు ముందు నుండే వేసుకోవాలని బొగ్గు రవాణాకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ డాక్టర్ జె అల్విన్ ని శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారుల సంఘం నాయకులు అధికారులకు ఉన్న పలు సమస్యలను డాక్టర్ అల్విన్‌కి విన్నవించడం జరిగింది. అధికారుల సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని అధికారుల సంఘం అధ్యక్షులు కె వెంకటేశ్వర రెడ్డి,డాక్టర్ ఆల్విన్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అండ్ మూమెంట్ డీజీఎమ్ సురేందర్ రాజు,శ్రీరాంపూర్ ఏరియా ఉపరితల గనుల ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎం శ్రీనివాస్, వి పురుషోత్తమ రెడ్డి , శ్రీరాంపూర్ ఏరియా ఏజెంట్లు ఏవీ రెడ్డి, గోపాల్ సింగ్, రాముడు, క్వాలిటీ మేనేజర్ కె వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్,సి హెచ్ పి డీజీఎమ్ డి.వి రావు,సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### గ్రామ ప్రత్యేక అధికారిని

# సన్మానించిన నాయకులు



**కడెం,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ సర్పంచ్ల పదవి కాలం ముగియడంతో ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసినదే, అయితే గురువారం రోజున కడెం మండలం ఎలగడప గ్రామంలో ఆ గ్రామ ప్రత్యేక అధికారి శ్రీమతి సంధ్యారాణిని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ముఖ్యమైన సమస్యల గురించి గ్రామ సభలో అధికారులతో మాట్లాడి,గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నరేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ రహీం, మండల నాయకులు మహమ్మద్ సలీం, భుమేష్, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాగోబా పూజకు సర్వసిద్ధం

# నేడే నాగోబాకు మహా పూజా

## నిర్వహించనున్న మెస్రం వంశీయులు

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి08, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా జాతరను పుష్యమాసం అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం రోజున



అర్ధ రాత్రి మహా పూజలు నిర్వహించనున్నారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల ప్రకారం నాగోబా కు నిర్వహించబోయే మహాపూజలకు మెస్రం వంశీయులు శ్రీకారం చుట్టారు. మహా పూజలతో ప్రారంభమయ్యే నాగోబా జాతర అధికారికంగా ఈనెల 15 తేదీ వరకు కొనసాగునుంది. నేడు మెస్రం వంశీయులు నాగోబా ప్రాంగణంలో చేరుకొని నాగోబాను సేకరించిన పవిత్రమైన గంగాజలంతో అభిషేకం చేసి మెస్రం వంశీయుల సంస్కృతి సంప్రదాయాల ప్రకారం డోలు తుడుమ్ సన్నాయిల మధ్య అంగరంగ వైభవంగా ఘనంగా మహాపూజలు జరుపుకుంటారు. అనంతరం మెస్రం వంశీయులలో కొత్తగా వచ్చిన కోడళ్లను నాగోబా ను పరిచయం( బేటింగ్ )చేస్తారు. కార్యక్రమాల తదనంతరం నాగోబా జాతర అధికారికంగా ప్రకటిస్తారు.



# గృహజ్యోతి లబ్ది దారులు విద్యుత్ అధికారులకు సహకరించాలి



సిబ్బంది , కాలనీ వాసులు పాల్గొన్నారు.

**ఖానాపూర్,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

ముస్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సుభష్ నగర్‌లో వార్డు కౌన్సిలర్ పౌజియ షబ్బీర్ పాషా ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏఈ తిరుపతి అనుసంధాన ప్రక్రియను ప్రారంభించారు.ఇందులో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు ఉచితంగా పొందుటకుగాను పట్టణంలోని విద్యుత్ అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చి మీటర్ బిల్లు ఇచ్చే సమయంలో మీ యొక్క రేషన్ కార్డు (బియ్యం కార్డు) ఆధార్ కార్డు,ప్రజపాలనలో తీసుకున్న రసీదులను చూపించి, మీ యొక్క సర్వీస్ నెంబర్‌కు అనుసంధానం చేయుటకు సహకరించగలరని కోరారు. అనంతరం ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం,షబ్బీర్ పాషా, ఏఈ తిరుపతి , విద్యుత్ సిబ్బంది , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తా





**- చిన్నారికి చేయూత, మానవత్వం చాటిన ఎమ్మెల్యే**

**ఖానాపూర్,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అంబేద్కర్ కాలనికి చెందిన మగ్గిడి విజయలక్ష్మి నవజాత శిశువు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్నీ ఖానాపూర్ లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ ను కలసి ఆరోగ్య పరిస్థితిని తెలిపారు. గురువారం వారం హైదరాబాద్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లిన ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ అంత బిజీ షెడ్యూల్ లో కొంత సమయాన్ని వెచ్చించి స్టానిక నాయకులకు ఫోన్ చేసి నవజాత శిశువు తల్లికి 10వేల రూపాయాలను చికిత్సలు చేయించుకోవడానికి అందించాలని కోరగా,వారు ఆ శిశువు ఇంటికి వెళ్లి వ రా వు ర్శిం చి , వ ది వే ల రూపాయాలను నవజాత శిశువు తల్లికి అందించారు. మంచి ఆసుపత్రికి వెళ్లి మెరుగైన చికిత్సలు చేయించుకోవాలని ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ ఆశిశువు కుటుంబ సభ్యులకు సూచించారు అని తెలిపారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా నీచ్చారు అని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకినేని దయానంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,అమానుల్లా ఖాన్,3వ వార్డ్ కౌన్సిలర్ జన్నారపు శంకర్, కంతం రవి,నాయకులు రాజేందర్, శేషాద్రి, రాజేశ్వర్,జహిర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి అదనపు నిధులు మంజూరు చేయ్యాలి



**తలమడుగు,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి చింతలపెల్లి దేవా రెడ్డి మనుమని వివాహానికి ఆహ్వానించడం జరిగింది. మరియు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం రామాలయం కల్యాణ మండపానికి అదునపు నిధులు మంజూరు చేయాలని గ్రామలోని పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది.

## కలప అక్రమ రవాణాలో ఒకరికి రిమాండ్

**బోథ్ టౌన్,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని అటవీ శాఖ అధికారులు బుధవారం రాత్రిగస్తీలో ధన్నూరు గ్రామం దగ్గర ఎడ్ల బండి పై రెండు టేకు కలప దుంగలను అక్రమ రవాణా చేస్తున్న ఆడె సకరం నాగపూర్ గ్రామవాసిని 14 రోజుల రిమాండ్‌లో ఆదిలాబాద్ జైలుకు పంపడం జరిగిందని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రమోద్ తెలిపారు,ఈ కేసులో ఇంకొక నాగపూర్ వ్యక్తి ఒక ధన్నూర్ వ్యక్తి కూడా ఉన్నారని,పట్టుబడిన కలప విలువ రూ. 9800/ ఉంటుందని తెలిపారు.ఈ కేసులో అధికారులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రమోద్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహేష్, అటవీ సిబ్బంది జబీర్ , రామకృష్ణ, శంభు, శ్రీను లు పాల్గొన్నారు.



# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం 2024 కాలమాని ఆవిష్కరణ



**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి చేతులమీదుగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం, నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి ఎం తో పాటు ఏరియా శ్రీరాంపూర్ ఎస్ ర్ పి గ్రూప్ ఏజెంట్ అయినటువంటి గోపాల్ సింగ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కొన్ని సమస్యల మీద చర్చిండమైనది ముఖ్యంగా నూతనంగా నియామకం పొందిన సింగరేణి గిరిజన బదిలీ వర్కర్లు ఎవరైతే, 190 అండర్ గ్రౌండ్ మాస్టర్లు పూర్తి చేసుకున్నారో, వారికి జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ ఇవ్వాలి అని, అభ్యర్ధలు వారికీ విన్నపాన్ని ఇవ్వడమైనది.అదేవిధంగా పక్షపాతం చూపించకుండా పని ప్రదేశాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో, ఆర్ ఓ ఆర్ ప్రకారం బ్యాక్లాగ్ పోస్టులలో, అర్హత ఉన్న వారికి యాక్టింగ్ కల్పించి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ ని అభ్యర్థించడం జరిగింది. దీనిమీద గౌరవ జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమస్యని పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం బానోత్ కర్ణ నాయక్ మాట్లాడుతూ సింగరేణి సిఎండిగా ఉన్నాటువంటి బలరాం ఈరోజు అందరికీ స్ఫూర్తి ప్రదాతగా కొనియాడుతున్నారని, ఎందుకంటే వారు చాలా పేదరికంలో పుట్టి అనేక సమస్యలను ఎదుర్కొంటూ, కష్టాన్ని అలాగే, చదువునే నమ్ముకుని జీవితంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా భరిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగి, ఒక నిరుపేద కుటుంబం నుండి ఐఆర్ఎస్‌గా ఎదిగి ఈరోజు సింగరేణి లాంటి పెద్ద సంస్థకు సిఎండిగా ఎదగడం యావత్ గిరిజన జాతి సంఘం నికి గర్వకారణం.వారే మన అందరికీ స్ఫూర్తి అని తెలియజేస్తూ, అదేవిధంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ అయినటువంటి సంజీవరెడ్డి సింగరేణి ఉద్యోగంలో జాయిన్ అయి కేవలం క్రమశిక్షణ,ప్రతిభలను,నమ్ముకుని సుమారు 40 సంత్సరాలు పనిచేసి,ఈరోజు ఒక ఏరియా జనరల్ మేనేజర్‌గా ఎదగడం మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాలని, అందరూ క్రమశిక్షణతోటి పనిచేసే రక్షణతో కూడిన ఉత్పత్తిలో భాగస్వాములు కావాలని భవిష్యత్తులో వచ్చే ప్రతి అవకాశాలను అందిపుచ్చుకొని, ఎదగాలని ఆశిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు భూక్యా చందర్,దారావత్ నవీన్ కుమార్, శశిధర్, ఇస్లావత్ దిలీప్, కుమార్, భరత్ నాయక్, వారితోపాటు ఏరియాలకు చెందిన మొత్తం 25 మంది గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.

### అధునాతన యంత్రాలను ప్రారంభించిన

# ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు నందు, గురువారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అధునాతన యంత్రాలను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్



మాట్లాడుతూ ఈ శావెల్ 6.5 కెపాసిటీ, 760 హెచ్ పి సామర్థ్యం కలిగినదని, దీని విలువ సుమారు 4.63 కోట్లు ఉంటుందని, దీన్ని మణుగూరు ఏరియా నుండి తెప్పించడం జరిగిందని అన్నారు. అలాగే శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లలో ఉత్పత్తి ఉత్పాదకతలో, రక్షణ లో ముందుంటారని తెలిపారు. దీనికి



కారణం మంచి పారిశ్రామిక సంబంధాలు ఉండటం అని తెలిపారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ కు కావలసిన యంత్ర సామాగ్రిని ఎప్పటికప్పుడు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.పురుషోత్తం రెడ్డి, సింగరేణి గుర్తింపు సంఘం నాయకులు శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కె బాజీ సైదా, శ్రీరాంపూర్ అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్ సుధీర్ జకుల్ వార్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి నల్లపు సత్తయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఇంజనీరు శ్యాంసుందర్రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శంకర్, ఉద్యోగులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్ కరపత్రాల విడుదల

**బెజ్జూర్,ఫిబ్రవరి 8బీ సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వద్ద గురువారం ఎస్ఎఫ్ఐ కొమరం భీం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 18వ తేదీ ఆదివారం రోజున టాలెంట్ పరీక్ష అన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని ఇట్టి పరీక్షకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మెద భీమేష్ అన్నారు. ఇట్టి పరీక్షలో పాల్గొనే విద్యార్థులు ఈనెల 16వ తేదీలోపు సంబంధిత ప్రధాన ఉపాధ్యాయుల వద్ద లేదా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో కానీ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇట్టి పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో 10 ర్యాంకులకు,ప్రతి మండలానికి మూడు ర్యాంకులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కొండ సాయిరాం మండల నాయకులు రామగిరి అర్జున్,రాదండి సాయి,క్రాంతి,ప్రవీణ్,రాజు పాల్గొన్నారు.



# ఎన్‌జిఆర్ఎస్ నుండి నిధులు మంజూరు



**తలమడుగు,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలాని కి ఎన్‌జిఆర్ఎస్ నిధులు నుండి సీసీ రోడ్స్ మంజూరు ఇప్పించిన కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ కి కృతజ్ఞతలు తెలిపిన జడ్పిటిసి గణేష్ రెడ్డి. తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర ఎన్‌జిఆర్ఎస్ నుండి 20లక్షల నిధులు మంజూరు కావడంతో సీసీ రోడ్ పనులను ప్రారంభించిన జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బి బాబాన్న, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ఎం కేదారేశ్వర రెడ్డి, కార్యవర్గం బర్కం మల్లేష్, కే ప్రతాప్, ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పినరు, చర్లపల్లి, ఝరి, పునగుడ, మందగుడ, కపర్దేవి, కొసాయి, దేగమ, పల్సి, దెవపూర్ వివిధ గ్రామాలలో సీసీ రోడ్డు పనులను ప్రారంభినారు వారితో పాటు వైస్ ఎంపిపి.మాధవ్, సర్పంచ్ రఘు, జ్ఞానేశ్వర్, దేవ్ రావు, శ్రీనివాస్, దత్తు, దాదా రావు, లాస్మన్న, సుభాష్, తిరుపతి, పోశెట్టి, శేఖర్, నర్సింహులు, ఉస్మాన్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ క్యాలెండర్ విడుదల

**గుడిహత్నూర్,ఫిబ్రవరి 8 మేజర్ సూర్య న్యూస్**

గుడిహత్నూర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆశ్రమ (బాలుర) తోషం టిటి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ రాథోడ్ ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావలసిన పి.ఆర్.సిని వెంటనే ప్రకటించాలని అన్నారు రావలసిన డిఏలను విడుదల చేయాలని బదిలీలలు



ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు ఆదర్శ గురుకుల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి వెంటనే నెలసరి జీతాలు చెల్లించాలని గిరిజన సంస్థలు ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలి పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని అన్నారు ఏ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఆశ్రమ ప్రధానోపాధ్యాయులు అభిమాన్ ఉపాధ్యాయులు శేషేరావ్, కరణ్ సింగ్, జాదావ్ఈశ్వర్ వసంత్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకంపై విద్యుత్ శాఖ ఇంటికి వెళ్లి అవగాహన

**గుడిహత్నూర్,ఫిబ్రవరి 8 మేజర్ సూర్య న్యూస్**



మండల కేంద్రంతో పాటు గ్రామాలలో గృహ జ్యోతి పథకంపై గురువారం విద్యుత్ శాఖ అధికారులు ఇంటింటికి వెళ్లి వినియోదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఏఏఓ ప్రతాప్ మాట్లాడుతూ గురు జ్యోతి పథకం 200 యూనిట్, కోసం అవసరమైన పత్రాలను పరిశీలన ప్రతి విద్యుత్తు లబ్ధిదారులు ప్రజాపాలన దరఖాస్తు రసీదు రేషన్ కార్డు నెంబర్ ఆధార్ నెంబర్ మొబైల్ నెంబర్ అందుబాటులో ఉంచుకొని విద్యుత్ బిల్లు తీయడం కోసం వచ్చినప్పుడు అందించాలని అన్నారు మరియు ఈనెల వరకు బకాయిలు ఉన్న బిల్లు క్లియర్ చేసుకున్నవారు మాత్రమే గురవ జ్యోతి పథకం పథకానికి అరువులు అని తెలిపారు ఆయన వెంట ఏఈ గౌతమ్ సీనియర్ అసిస్టెంట్ కిరణ్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భరంపూర్ గ్రామంలో పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**తలమడుగు,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద ప్రజలు సమర్పించిన దరఖాస్తులలో తప్పిదాలను సవరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే బృందాలను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. అన్నారు. బుధవారం తలమడుగు మండలం భరంపూర్ గ్రామంలో మహాలక్ష్మి



పథకం కింద 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో ప్రజాపాలన దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించగా పలువురు సమగ్ర వివరాలను సమర్పించలేదని వెల్లడయ్యిందని అన్నారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులలో తప్పిదాలను సవరించేందుకు సర్వే బృందాలు నియమించామని, ఆ బృందాలు ఈ నెల 10 వరకు గ్రామాలలో పర్యటిస్తాయని అన్నారు. ప్రధానంగా దరఖాస్తులలో గ్యాస్ ఏజెన్సీ పేరు, కన్స్యూమర్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను సరిగా పొందుపర్చలేదని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేయుటకు ప్రత్యేక యాప్ ను రూపొందించిందని, ఈ యాప్ సహాయంతో వివరాలను సరి చేయడం జరుగుతుందని తెలిపారు. తప్పిదాలను సరిచేసేందుకు మండలాల పరిధిలో ఎంపీడీఓలు, తహశీల్దార్ లు, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారుల నేతృత్వంలో ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి నేటి నుండి బుధవారం వరకు వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు సర్వే బృందాలకు సహకరించాలని, సక్రమంగా ఉన్న దరఖాస్తులు ఆమోదం నిమిత్తం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని, సర్వే బృందాలు తమను సంప్రదించలేదని ఇతర దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రపరచుకోవాలని, కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు గ్రామంలో మహాలక్ష్మి పథకం వెరిఫికేషన్ ప్రక్రియను, గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమాకాంత్, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల జిల్లా టీఎన్జీవో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ టి ఎన్ జి ఓస్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నికల పర్యవేక్షణకు మంచిర్యాల జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్క ప్రాథమిక సభ్యులు క్రమశిక్షణతో ఉండాలని, టిఎన్జీవో యూనియన్ నియమ నిబంధనలకు లోబడి ఉండాలని ఎవరైనా యూనియన్ ను అప్రతిష్ట పాలు చేయాలని ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో 6 యూనిట్లలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను,సభ్యులను అభినందించారు. జిల్లా కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ తేదీ ప్రకటించారు. ఈ నెల 12న జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,ఎన్నికల అధికారిగా సంద అశోక్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుని,అబ్జర్వర్ గా కస్తూరి వెంకటేశ్వర్లుని నియమించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూముల రామ్మోహన్,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,టి ఎన్ జి ఓస్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,టి ఎన్ జి ఓస్ జిల్లా ఉపాధ్యక్షులు కెజియా రాణి,సతీష్ కుమార్, శ్రీధర్ రాజు సంయుక్త కార్యదర్శి సునీత,ప్రభు, సభ్యులు మోషిన్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యదర్శి అజయ్, ప్రశాంత్,ఉపాధ్యక్షులు ప్రకాష్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,సభ్యులు రామ్ కుమార్,రవికిరణ్,పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో దారుణం

### నడిరోడ్డుపై నరికివేత...ప్రేమ పేరుతో ఉన్మాదం

**ఖానాపూర్ టౌన్,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ప్రేమోన్మాది అంబేద్కర్ నగర్ కు చెందిన అలేఖ్య అనే యువతిని దారుణంగా నరికి చంపినాడు. వివరాల్లోకి వెళితే అంబేద్కర్ నగర్ కు చెందిన శ్రీకాంత్, అదే నగర్ కు చెందిన అలేఖ్య అనే యువతని ప్రేమించినాడు. అలేఖ్యను పెళ్లి చేసుకుంటానని వారి కుటుంబ సభ్యులకు తెలిపినాడు. శ్రీకాంత్ కుటుంబ నేపథ్యం దృష్టిలో పెట్టుకొని అలేఖ్య కుటుంబ సభ్యులు ఈ పెండ్లికి నిరాకరించినారు. తనకు దక్కనిది ఎవరికి దక్కకూడదనే ప్రేమోన్మాదంతో రగిలిపోతున్న శ్రీకాంత్ కు, టైలరింగ్ ముగించుకొని తన బంధువు తో కలిసి ఇంటికి వస్తున్న అలేఖ్యను శివాజీ నగర్ లో గొడ్డలితో నరికి చంపినాడు. అడ్డువచ్చిన అలేఖ్య బంధువు ను సైతం గొడ్డలితో తీవ్రంగా గాయపరిచినాడు. అలేఖ్య బంధువు చేతిలో ఉన్న చిన్న పిల్లాడికి కూడా గాయాలు అయ్యాయి. ఒకరు చనిపోవడం, ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో వారి కుటుంబాలలో తీవ్ర విషాదం నెలకొంది. అలేఖ్యను చంపిన ప్రేమోన్మాది ని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు, అక్కడికి వచ్చిన ప్రజలు డిమాండ్ చేసినారు.

## దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

### - శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్:**

దేశ వ్యాప్తంగా పదహారవ తారీఖున తలపెట్టే సమ్మెను విజయవంతం చేయాలని శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసి సంఘం, శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల హైపవర్ వేతనాలు, అంగన్వాడీ, ఆశావర్కరులకు చట్ట పరమైనా వేతనాలు చెల్లించాలని,హిట్ అండ్ రన్ చట్టంకు ఉపహరించుకోవాల్ని అన్నారు. దేశ వ్యాప్త సమ్మెలో కాంట్రాక్ట్ కార్మికులు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ




కార్యక్రమంలో ఏఐటీయూసి ఏరియా సహాయ కార్యదర్శి కొమురయ్య, సంగం సదానందం,రాజయ్య, నర్సింగరావు, నవీన్ రెడ్డి, పర్శురాం, మహేష్,రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోబా జాతరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు

- 600 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు.
- సిబ్బంది పాటించే విధి విధానాలు నియమాలపై బుక్లెట్ రూపకల్పన,అందజేత.
- 100 సీసీటీవీ కెమెరాలతో ప్రత్యేక నిఘాలి
- ప్రజలతో నిదానంగా నడుచుకోవాలి
- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

రెండవ అతిపెద్ద గిరిజన జాతరగా సంప్రదాయ పద్ధతుల్లో జరిగే నాగోబా జాతరకు పోలీస్ శాఖ పూర్తి సంసిద్ధతతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసిందని జిల్లా ఎస్పీ గౌష్



ఆలం ఐపిఎస్ తెలిపారు. ఈరోజు సాయంత్రం స్థానిక నాగోబా దర్బార్ హాల్ నందు నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందికి మార్గదర్శనం చేశారు. జాతర నందు నిర్వహించవలసిన విధులపై ఒక చిన్న బుక్లెట్ ను తయారుచేసి సిబ్బంది ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది ప్రజల పట్ల నిదానంగా సత్ప్రవర్తతతో వ్యవహరించాలని తెలిపారు. తమకు కేటాయించిన స్థలాలలో మూడు షిఫ్టుల నందు సిబ్బంది ఎల్లవేళలా హాజరుతో ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించారు. జాతర మొత్తాన్ని 100 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి మూడు కంట్రోల్ రూమ్ ల ద్వారా 24 గంటలు పర్యవేక్షణ నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధులను నిర్వర్తించే సమయంలో గుర్తింపు కార్డులను ధరించాలని సూచించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితిలోనైనా హెల్ప్ డెస్క్ లేదా రిసెప్షన్ సెంటర్లను సంప్రదించాలని సూచించారు. జాతర నందు ఎటువంటి మద్యానికి అనుమతులు లేవని ఎవరైనా మద్యం అమ్మడానికి చూస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ జాతర రేపు 9వ తారీకు రాత్రి మహా పూజతో ప్రారంభమై 15వ తారీకు వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి పాయింట్ బుక్ లను అందజేయడం జరిగిందని, సిబ్బంది నిర్వహించవలసిన విధులను అందులో పొందుపరచడం జరిగిందని సూచించారు. జాతరకు విచ్చేసిన కొమరం భీం ఆసిఫాబాద్, రామగుండం, ఆదిలాబాద్ జిల్లా పోలీసులకు ప్రత్యేకంగా సిబ్బందికి కావలసిన కనీస అవసరాలతో కూడిన కిట్టును అందజేయడం జరిగింది. జాతర సమయంలో బైక్ పెట్రోలింగ్, ఫుట్ పెట్రోలింగ్,షీ టీం,పార్కింగ్,ఎగ్జిబిషన్,బందోబస్తు,మఫ్టీ పార్టీలో,పోలీసులు విధులను నిర్వర్తిస్తుంటారని తెలిపారు. సిసిఎస్ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రత్యేకంగా నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డిఎస్పి సిహెచ్ నాగేందర్, ఉట్నూర్ సిఐ రామకృష్ణ, ఇచ్చోడా సీఐ చంద్రశేఖర్ ఎస్సై డి సునీల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అడెల్లి పోచమ్మ ఆలయ అభివృద్ధికి

## వెక్టర్ కళాశాల యాజమాన్యం విరాళం

**భైంసా,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలో అడెల్లి పోచమ్మ ఆలయ అభివృద్ధికి నిజామాబాద్ వెక్టర్ కళాశాల కరస్పాండెంట్ కే.గజానన్ 5000 రూపాయల విరాళాన్ని కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరికి అందించారు.ఈ కార్యక్రమంలో భైంసా సంస్కార్ పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ ఉన్నారు.



### అత్యవసర సమయంలో

## రక్తదానం చేసిన కానిస్టేబుల్ గంగాధర్




**భైంసా,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ఆదర్శ హాస్పిటల్‌లో రేణుక అనే పేషెంట్ కు ఆపరేషన్ నిమిత్తం ఏ పాజిటివ్ ఎర్ర రక్త కణాలు అవసరం అయ్యాయి.వెంటనే ఆసుపత్రి సిబ్బంది సురేష్ బ్లడ్ డోనర్స్ గ్రూప్ కు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ గంగాధర్ రక్తనిధి కేంద్రానికి వచ్చి ఏ పాజిటివ్ ఎర్ర రక్త కణాలను దానం చేశారు.అనంతరం రక్తదానం చేసిన కానిస్టేబుల్ గంగాధర్ ను రోగి బంధువులు,ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో సాయినాథ్,రాము,సురేష్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది గోపి, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రతపై

## వాహనదారులకు అవగాహన కలిగించిన ఎస్సై.నరేష్




**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 8 సూర్య మేజర్ న్యూస్**

రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు జనవరి 15వ తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తాళ్ళ గురజాల ఎస్సై నరేష్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పోచమ్మ గడ్డ జంక్షన్ వద్ద ఏస్ఐ, పాల్గొని రోడ్డు భద్రత గురించి వాహనదారుల కు హెల్మెట్ పై అవగాహన కలిపించారు. ఎక్కువశాతం మరణాలు హెల్మెట్ వాడకపోవటం వల్ల జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు మోటార్ సైకిల్ తో పాటు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి హెల్మెట్ ధరించినవాళ్లకు పువ్వులు అందించి ప్రోత్సాహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పోలీస్ స్టేషన్ సిబ్బంది. వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## భీమా చెక్కు అందజేత

**కౌటాల ఫిబ్రవరి 8 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద 436 రూపాయలు కట్టి సాధారణ మరణం పాలైన బసర్కర్ దివాకర్ సతీమణి సులోచనకు రెండు లక్షల రూపాయల బీమా పరిహారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు, మంచిర్యాల రీజనల్ మేనేజర్ శ్రీ మురళీ మనోహర్ రావు



గురువారం అందజే శారు. కౌటాల శాఖ యందు ఖాతాలు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరు ఇటువంటి బీమాను చేసుకోవడం వలన దురదృష్టవశాత్తు మరణం సంభవించిన యెడల వారికి బీమా సౌకర్యం ఉంటుందని అందరూ తప్పకుండా బీమా చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌటాల శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి, ముత్తంపేట్ శాఖ నిర్వహణ అధికారి అజేష్, కౌటాల శాఖ క్షేత్రాధికారి మనోహర్, అకౌంటెంట్ రాజేష్, క్యాషియర్లు భాస్కర్, గోపీలు, సీఎస్పీలు ప్రకాష్, మోరేష్ లు, మహిళా సంఘాల ప్రతినిధులైన ఇన్చార్జి ఏపిఎంలు కుసుమ, తిరుపతి, సీసీలు రాజమణి, కల్పన, శంకర్, కుసుమ బ్యాంకు మిత్ర నీరజ ఇంకా బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన చైర్ పర్సన్, వైస్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్ కు ఘనంగా సన్మానం




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 08, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం వీగిపోయి, క్యాతనపల్లి మున్సిపాలిటీని అధికారం కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లెరాజు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పార్టీ కార్యాలయంలో చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లకు ఘన సన్మానం చేయడం జరిగింది. అనంతరం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కృషి ఫలించి సింగరేణి ఉద్యోగాలలో స్థానికులకే 80% రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించారు, సింగరేణిలో 441 కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తిరపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు. తదనంతరం పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ చైర్మన్,వైస్ చైర్మన్లకు పూల మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ మున్సిపల్ అధికారులు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లెరాజు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్,అబ్దుల్ అజీజ్,మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్,నీలం శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు సంఘ బుచ్చయ్య,మేకల శ్రీనివాస్,భూమేష్, మా%శీ%త్ రవి,ఆకుల రాజయ్య,పలిగిరి కనకరాజు,బత్తుల వేణు,నక్క శ్రీనివాస్, మారేపెల్లి రాజయ్య,సురేష్,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లాడెన్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సుధాకర్,కనకయ్య,రామ్ సాయి,నవీన్,కనకం వెంకటేశ్వర్లు, కుర్మ సుగుణాకర్, ఆకుల స్వామి, కుర్మ సురేందర్,చంద్రయ్య,శివ,బైరి మల్లేష్ మరియు మహిళా నాయకురాలు పుష్ప, కల్పన, సృజన,కమల,సునీత తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

**నిర్మల్ ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ భారతీ లక్ పతి నాయక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఫోటో రోల్స్ 2024 పై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పారదర్శకమైన, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. చనిపోయిన ఓటర్ వివరాలను కచ్చితమైన ధ్రువపత్రాలు పరిశీలించిన తర్వాతనే జాబితా నుండి తొలగించాలని, అదేవిధంగా బదిలీ అయిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు జరగాలని, ఎక్కడ ఎలాంటి అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఓల పనితీరును పరిశీలించాలని, ఒకే ఇంటి నెంబరు పరిధిలో ఉండే ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఒకే ఇంటి నెంబర్ పై ఎక్కువమంది ఓటర్లు ఉన్నట్లయితే ఆయా ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే బిఎల్ఓ బిఎల్ఎ లు పారదర్శకమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి సమన్వయంతో పని చేయాలని, ఒకే చోట ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లయితే వాటికి ఎంట్రీ, ఎగ్జిట్ వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటరు స్లిప్పుల పంపిణీలో ఆలస్యం జరగకూడదని, ఏదైనా కారణం చేత ఓటర్ స్లిప్పులు ఓటరుకు చేరనట్లయితే ఆన్లైన్ ద్వారా వాటిని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నిర్మల్ కిశోర్ కుమార్, మంచిర్యాల బి. రాహుల్, ఉమ్మడి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి



**సోన్, ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పాక్ పట్ల, కడ్తాల్, సాకేర గ్రామాల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు గురువారం గావ్ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రవాసిలు రాచకొండ సాగర్, దేశెట్టి సురేష్, రాచ మనోహర్, నవీన్ , సాయినాథ్,మండల కన్వీనర్ మార గంగారెడ్డి , కొకన్వీనర్ మేకల అశోక్ లు, పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల్లో కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, పేదలకు అంత్యోదయ , ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తున్నారని, రైతులకు అతి తక్కువ ధరలలో ఎరువులని సబ్సిడీ ద్వారా అందజేస్తూ రైతన్నలను ఆదుకోవడం జరుగుతుంది. మహిళా సంఘాలకు అతి తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం ద్వారా మహిళలకు చేయూత ఇవ్వడం , ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఆరోగ్య ప్రదయిగా ప్రతి కుటుంబానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుర్రం నారాయణ, బర్మా గంగాధర్, గోవర్ధన్ రెడ్డి,రమేష్ ,వినాకర్, దినేష్, గంగారెడ్డి, ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## బచ్పన్ పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే




**సోన్, ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్:**

బచ్పన్ పాఠశాలలో గురువారం ఫ్రూట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అయ్యన్న రచన విద్యార్థులకు ఫ్రూట్స్ తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు అని, విద్యార్థులు చాక్లెట్లు వంటి పదార్థాలు తినకుండా కాలానుగుణంగా వచ్చే ఫ్రూట్స్ ను మాత్రమే తినాలని సూచించారు. ఫ్రూట్స్ వల్ల కలిగే లాభాల గురించి, ఫ్రూట్స్ తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉంటే చదువు బాగా వస్తుందని సూచించారు. అనంతరం విద్యార్థులకు రకరకాల ఫ్రూట్స్ చూయించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఫ్రూట్స్ ను తినిపించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అయ్యన్న గారి శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రం అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం

**నిర్మల్ ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్**

కేరళ ప్రభుత్వం పట్ల బిజెపి అనుసరిస్తున్న విధానాలకు నిరసన వ్యక్తం చేస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులు గురువారం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నూతన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని, ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆయన అన్నారు.



సూర్య
శుక్రవారం, 09 ఫిబ్రవరి 2024

# ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## ఏఐటియుసి నాయకుల పిలుపు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్.**

శ్రామిక వర్గ హక్కుల పరిరక్షణకై ఫిబ్రవరి 16న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక, కర్షక, రైతుల అనేక హక్కులను కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని, కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, కార్మిక చట్టాల రక్షణ కై దేశవ్యాప్తంగా సమ్మెను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని




ఆరోపించారు. దేశ సంపదను అధానీ, అంబానీ లాంటి వారికి దోచిపెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. అదేవిధంగా కార్మికులను కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలుగా చేసి, వారి శ్రమను బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం శ్రామికుల హక్కులను కాలు రాస్తుందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ వారికి అనుకూలంగా మార్పు చేసి, కార్మిక వర్గానికి పోరాడే హక్కును,సమ్మె హక్కును, కనీసం మాట్లాడే హక్కును సైతం లేకుండా విధి విధానాల రూపొందిస్తుందని ఆరోపించారు. శ్రామికులు దేశానికి వెన్నుముక్క లాంటివారని, వారితోనే దేశ పురోగతి సాధ్యమని తెలిపారు. అటువంటి కార్మికుల నడ్డి విరిచి, వారిని కార్పొరేటర్ శక్తులకు కట్టు బానిసలుగా చేసే విధంగా చట్టాల రూపొందిస్తుందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో ధరల నియంత్రణ లేకుండా పోయిందని,పెట్టుబడిదారులు ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం బడా కార్పొరేట్లకు సుంకాలు తగ్గిస్తూ, వారికి లాభం చేకూరుస్తుందని, కానీ ప్రజలకు అవసరమైన సరుకులపై మాత్రం వివిధ ట్యాక్స్ లు వేస్తూ పేద ప్రజలను దోచుకుంటుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, అధిక ధరలతో కార్మికులను అణిచివేస్తూ, కార్మిక కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తూ, 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి,కార్మికులకు కనీస వేతనాలు లేకుండా,వారిచే వెట్టి చాకిరి చేయిస్తూ,వారి శ్రామిక శ్రమను దోచుకోవడానికి చూస్తున్నాయని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని, విద్యుత్ బిల్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి ప్రభుత్వం హామీ ఏమైందని ప్రశ్నించారు.దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగి, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక, మనస్తైర్యాన్ని కోల్పోయి, ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి నిరంకుశ విధానాలతో బిజెపి ప్రభుత్వం ఒకవైపు పాలన కొనసాగిస్తూ, మరోవైపు కేంద్రంలో తనకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో అధికారాన్ని కైవసం చేసుకుంటూ, దేశంలో నియంతృత్వ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తూ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్మిక వర్గ ప్రయోజనాలకై, సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 16న జరిగే దేశ సమ్మెలో కార్మికులు,కర్షకులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పోరాడి సాధించుకున్న డిపెండెంట్ హక్కును గతంలో డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు గనులపై అధికారులు,కార్మిక సంఘం నాయకులు ఇచ్చేవారని, అటువంటి విధానాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్వస్తి పలికి కేవలం తమకు మాత్రమే పేరు రావాలని దురుద్దేశంతో అధికారిక వేదికలపై డిపెండెంట్ లకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తామేమి తక్కువ కాదని గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే అనుసరిస్తూ, హైదరాబాద్ లో డిపెండెంట్ లకు నియామక పత్రాలు అందజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సుమారు 10-15 లక్షల రూపాయల సింగరేణి సొమ్మును ఖర్చు చేసి, కేవలం రాజకీయంగా పబ్బం గడపడానికే హైదరాబాద్ లో డిపెండెంట్ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలను స్వస్తి పలికి, పాద పద్ధతిలోనే డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మరలా అదే రాజకీయ జోక్యాన్ని సింగరేణిలో కొనసాగించాలని చూస్తున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం గత ఎన్నికలు వచ్చిన హామీ మేరకు సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేరు ప్రఖ్యాతలు సంపాదించాలంటే సింగరేణిలో గతంలో మాదిరి పరుగు పందాలు పెట్టి 50 వేల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, భారీ సభ ఏర్పాటు చేసి, వారికి హైదరాబాద్ లో నియామక పత్రాలు అందజేయాలని సూచించారు. అదేవిధంగా కోల్ ఇండియా మాదిరి పెర్క్ పై ఐటీ రియంబర్స్మెంట్ ను చెల్లించే ఉత్తర్వులను, కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సహకారం చేస్తూ, అట్టి ఉత్తర్వులను హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ నిర్వహించి వారికి అందజేసి పేరు గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఇప్పకాయల లింగయ్య, మైనింగ్ స్టాఫ్ నాయకుడు గోపతి సత్యనారాయణ, నాయకులు పెద్దపల్లి బానయ్య, గాండ్ల సంపత్, మర్రి కుమారస్వామి, కే ఓదేలు, కే కొమురయ్య, పారేపల్లి సంజీవ్, ఆంథోనీ దినేష్ లు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు విద్య తోడ్పడుతుంది

## జిల్లా జడ్పీ సిఈఓ కాకరాల నరేందర్



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్.**

విద్య ఆర్జన మహిళలను ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా ఎదిగేందుకు విద్య తోడ్పడుతుందని, విద్యతోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమని జిల్లా జడ్పీ సీఈఓ కాకరాల నరేందర్ తెలిపారు. లయన్స్ క్లబ్ మంచిర్యాల గౌతమి సహకారంతో జిల్లా వయోజన విద్యాశాఖ అధ్వర్యంలో గురువారం మందమర్రి పట్టణంలోని శ్రీపతినగర్ లో ఏర్పాటుచేసిన వయోజన విద్య, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి, వయోజనులతో అక్షరాలను దిద్దించి, అక్షరబ్యాసం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో అత్యున్నతంగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలకు ఓపిక ఎక్కువ అని, వారు అనుకున్నది సాధించేంత వరకు విశ్రమించరని, మహిళల పట్టుదలకు అది నిదర్శనమన్నారు. సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే స్వయం ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. మహిళలు కుట్టు మిషన్ నేర్చుకొని, ఆర్థికంగా బలపడాలని కోరారు. మందమర్రి చైతన్యవంతమైన ప్రాంతమని, ముఖ్యంగా మహిళలు అన్ని



రంగాల్లో, ఉద్యమాల్లో ముందు ముందుండి పోరాడారని గుర్తు చేశారు. వయోజనులు విద్యను అభ్యసించడంతో సమాజంలో గౌరవం పెరుగుతుందని, ఎవరిపైన ఆధారపడే అవకాశం ఉండదని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ విద్యకు వయస్సుతో పనిలేదని, చదువుకునేందుకు వయోజనులు ముందుకు రావాలని కోరారు. మహిళలకు విద్య అనేది ఆయుధమని, విద్యతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే సదుద్దేశంతో కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి గాదరాజు కల్పన, మున్సిపల్ డిప్యూటీ ఈఈ మిట్టపల్లి సుమతి, మెప్మా టిఎంసి ఏనుగు రఘురామ్, జిల్లా కోర్ టీమ్ యూత్ అండ్ స్పోర్ట్స్ సభ్యుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, లయన్స్ క్లబ్ మంచిర్యాల గౌతమి అధ్యక్షుడు భీమా మల్లేశ్, కోశాధికారి బొద్దున ఉదయ్ కిరణ్, జిల్లా కో ఆర్డినేటర్ ఉస్కమల్ల రాజేంద్ర ప్రసాద్, లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖి అధ్యక్షురాలు, డిఆర్పి బండ శాంకరీ, డిఆర్పి లు అశోక్ రావు, కొండు జనార్ధన్, వెంకటేశ్వర్లు, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పులేటి నరేష్, కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం నిర్వహకురాలు ఉప్పులేటి గోపిక, శిక్షకురాలు ఉప్పులేటి శారద, స్థానికులు రామసాని సోమయ్య, రామసాని శేఖర్, మంతెన సదానందం, అంతడుపుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి పట్టణంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ- ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పట్టణంలోని తిరుమల హిల్స్ హెచ్. పి. పెట్రోల్ బంక్ ఎదురుగా బైక్ పై వెళ్తున్న ముగ్గురిని లారీ ఢీకొట్టింది. దీంతో బైక్ పై ఉన్న ఇద్దరు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు

# సింగరేణి అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- మరిన్ని కొత్త ఉద్యోగాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి
- డిపెండెంట్ల ఉద్యోగ అర్హత వయస్సు సడలింపుకు కృషి
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రజా పాలనలో సింగరేణిలో కొత్త ఉద్యోగాలు, గనులు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ నిరుద్యోగులకు కొత్త ఉద్యోగాలు ఇస్తామన్న మాటను వెంటనే నిలుపుకున్నామని, ఇంతకుముందు వైద్య శాఖలో సుమారు 7000 ఉద్యోగాలు కల్పించగా, సింగరేణిలో 441 ఉద్యోగాలను కల్పించామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బుధవారం జరిగిన సింగరేణిలో కొత్త ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా సింగరేణిని కార్మికుల సంస్థగా రూపు దిద్దుతున్నామని అన్నారు. ప్రతి ఏడాది సింగరేణిలో కొత్త ఉద్యోగాలను కల్పిస్తూ, పూర్తి స్వేచ్ఛ కల్పిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రశ్నించే ప్రతి వారిపైన కేసులు పెట్టి, వేధించిందని ఆరోపించారు. కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి ప్రాంతంలో సింగరేణి నిధులతో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంచడానికి గల అవకాశాలు తప్పక పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాటకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలిపారు. సింగరేణి అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో పుట్టి పెరిగిన తనకు కార్మికుల కష్టసుఖాలు తెలుసునని తెలిపారు. సింగరేణిని మరింత పటిష్ట పరుస్తామని, కొత్తగా గనులు తేరుస్తామని, సింగరేణి నీ ప్రైవేటీకరణ నుండి కాపాడుతామని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు ఎవరు ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వం ఇప్పుడు మీ ముందుకు వచ్చిందన్న విషయాన్ని తెలియజేయడానికే హైదరాబాద్ నగరంలో కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.ప్రత్యేక అతిథి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికులు కోల్పోయిన హక్కులను, సంక్షేమాన్ని తిరిగి అందించడమే తమ ధ్యేయమని, సింగరేణికి మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సింగరేణి అభివృద్ధికి, కార్మిక సంక్షేమానికి అనేక సూచనలను అందించారు. సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి, ఇందనశాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే వినోద్, కోవ లక్ష్మి, పాయం వెంకటేశ్వర్లు, ఠాకూర్ మక్కన్ సింగ్, కొక్కిరాల ప్రేంసాగర్ రావు, డాక్టర్ మట్ట రాఘవయ్య, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణి డైరెక్టర్లు డి సత్యనారాయణ, ఎన్వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి,కో ఆర్డినేషన్ జనరల్ మేనేజర్ ఎం సురేష్, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ దేవేందర్, పర్సనల్ జనరల్ మేనేజర్ బసవయ్య, హనుమంతరావు లు పాల్గొన్నారు.





## ఇంజనీరింగ్ పనులు త్వరితగతిన సకాలంలో పూర్తి చేయాలి - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో మంజూరైన ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి , పంచాయితీ రాజ్, ట్రైబల్, జాతీయ రహదారులు, పరిశ్రమల శాఖల అధికారులను జిల్లా పాలనాధికారీ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో.కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల ఇంజనీరింగ్ ఈ ఈ, డి ఈ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులను పనుల పురోగతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో





ఇంజనీరింగ్ పనులు మంజూరు అయిన పనులలో ఎన్ని పూర్తయ్యాయని, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయని శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. మంజూరైన పనులన్నీ త్వరితగతిన పూర్తి చెయ్యాలని, ప్రోగ్రెస్ లో ఉన్న పనులను, గ్రామాలలోని తదితర పనులు అధికారులు పర్యవేక్షించి పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఈ ఈ పంచాయితీ రాజ్ అధికారి శంకరయ్య, ఆర్ అండ్ బి అశోక్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేసిన ఎస్పీ

**నిర్మల్ ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా పోలీస్ సాయిద దళ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సలీం



అనారోగ్యంతో బాధపడుతూ గత ఏడాది మృతి చెందారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో మృతుని కుటుంబ సభ్యులకు పోలీస్ భద్రత పథకం ద్వారా మంజూరైన ఎనిమిది లక్ష రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ జానకి షర్మిల అందజేసారు. పోలీసు కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## హంపోలి(కె) గ్రామంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం

**భైంసా,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని హంపోలి(కె) గ్రామంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బైంసా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బి.రాజేశ్వర్ పాటిల్ పాల్గొని గ్రామస్తులకు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గణేష్ పటేల్,తిరుపతి,అర్జున్,శ్రావణ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్. ఎస్. ఆర్. -2024 తుది జాబితా విడుదల

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి08,సూర్య మేజర్ న్యూస్ :**



ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం -2024 లో భాగంగా ఓటరు జాబితా రూపకల్పన ప్రక్రియలో తుది జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేయడం జరిగిందని, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ ల నుండి దరఖాస్తులు స్వీకరించి నూతన ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు. జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించి తుది జాబితా తయారు చేయడం జరిగిందని తెలిపారు. 002- చెన్నూర్ (ఎస్. సి.) నియోజకవర్గంలో 95 వేల 974 మంది పురుషులు, 97 వేల 264 మంది స్త్రీలు, 7 మంది ట్రాన్స్ జెండర్లు, 7 మంది ఎన్.ఆర్.ఐ., 134 మంది సర్వీస్ ఓటర్లు, 003-బెల్లంపల్లి (ఎస్. సి.) నియోజకవర్గంలో 86 వేల 802 మంది పురుషులు, 88 వేల 530 మంది స్త్రీలు, 13 మంది ట్రాన్స్ జెండర్లు, 2 మంది ఎన్ ఆర్ ఐ లు, 162 మంది సర్వీస్ ఓటర్లు, 004-మంచిర్యాల నియోజకవర్గంలో 1 లక్షా 38 వేల 472 మంది పురుషులు, 1 లక్షా 40 వేల 559 మంది స్త్రీలు, 25 మంది ట్రాన్స్ జెండర్లు, 27 మంది ఎన్ ఆర్ ఐ లు, 335 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, మొత్తం జిల్లా వ్యాప్తంగా 3 లక్షల 21 వేల 248 మంది పురుషులు, 3 లక్షల 26 వేల 353 మంది స్త్రీలు, 45 మంది ట్రాన్స్ జెండర్లు, 36 మంది ఎన్ ఆర్ ఐ లు, 631 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు.

## కోసు పటేల్ గూడలో ప్రాథమిక పాఠశాల ప్రారంభించిన అభినవ్ సర్దార్ ,జిల్లా డిప్యూటీ కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేంద్ర

**సిరికొండ ఫిబ్రవరి 08 సూర్య మేజర్ న్యూస్**




సిరికొండ మండలంలోని సుంకిడి గ్రామ పంచాయతీ పరిధిలోని కోసు పటేల్ గూడలో కొత్తగా పాఠశాల ప్రారంభించారు. పాండుగూడ గ్రామ నుంచి గతం మూడు సంవత్సరాల క్రితం విడిపోయి నూతనంగా మరో ప్రాంతంలో కొత్తగా కోసు పటేల్ గూడగా నామకరణం చేసి ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఆ గ్రామంలో పాఠశాల లేక పోవడం వల్ల సీసీ ఇండస్ట్రీ అభివన్ సర్దార్ ఫౌండేషన్ అధ్వర్యంలో కోసు పటేల్ గూడ గ్రామానికి తమ దయాగుణంతో స్కూల్ బిల్డింగ్ సమకూర్చినారు. అంచెలంచెలుగా ఎదిగి ఒదిగిన ఉండటంలో తనకు తానే సాటి, ఇంత దయ గుణం ఉన్న అభినవ్ సర్దార్ మా గ్రామానికి దత్తత తీసుకొని, మొదటగా పూర్తి గుడిసె నుండి భవన నిర్మించి ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా సాధించాలంటే విద్య తోనే సాధ్యం, పిల్లలు తప్పనిసరిగా బడికి రావాలని చిన్న నుంచి బడిలోనే చదువుకొని ఉద్యోగం సాధించుకోవాలని అన్నారు. చదువు ఉంటేనే ముందుకు వెళ్లారని, పిల్లలను బడికి తప్పకుండా పంపాలి, వచ్చే రోజుల్లో చదువు ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ జిల్లా డిప్యూటీ కలెక్టర్ రాథోడ్ రమేష్, జిల్లా వైద్య అధికారి నరేంద్ర, అభినవ్ సర్దార్ శ్రీవేణి, వ్యవసాయ శాఖ అధికారి కైలాస్, సి ఆర్ పి నగేష్, రాయిగూడ, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ ప్రకాష్, సిరికొండ మాజీ సర్పంచ్ పెంటన్న, మాజీ సర్పంచ్ బషీర్, టీచర్ అత్మరావ్, గ్రామ పటేల్ కుమరం రావుజీ, దేవరి కుమరం జంగుబాపు, మహజన్ కోరేగ వాగు, కుమరం కోసెరావ్, కార్బారి. కుమరం యాదవ్ రావ్, పెందుర్ లక్ష్మణ్ లింబరావ్ జంగు కటోడ పెందుర్ ఆనందరావు యూత్ యువకులు మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి, వివేక్ చిత్రపటాలకు పాలాభిషేకం



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్.**

కోల్ బెల్ట్ ప్రాంతంలోని స్థానిక యువతకు సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలు ఇవ్వడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మందమర్రి పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా నాయకులు సొత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ సింగరేణిలో స్థానికులకు 80 శాతం ఉద్యోగ కల్పనకు కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు తక్కువ ఉండటం వల్ల స్థానికులు అనేక ఇబ్బందులు పడ్డారని, గత 30 ఏళ్లుగా స్థానిక యువకులు పడుతున్న బాధలను చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అర్థం చేసుకొని, సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి స్థానికులకు 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి సింగరేణి ప్రాంతంలో యువకులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, వెంటనే ఆ విధంగా చర్యలు తీసుకోవడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని, నాయకులు కనకం రాజు, దుర్గం ప్రభాకర్, ఎండి సుకూర్, బుర్ర ఆంజనేయులు గౌడ్, బూడిద శంకర్, వద్దూరి సునీల్ కుమార్, ఆకుదారి శ్రీనివాస్, ఎర్ర రాజు, రాయబారపు కిరణ్, గడ్డం శ్రీనివాస్, రెడ్డి ఐలయ్య, ముదారపు శేఖర్, మహిళా నాయకురాలు రాధ, స్రవంతి, శ్రీలత, సమత, సుమలత, రాజేశ్వరి, కనక లక్ష్మీ, లావణ్య, నాయకులు రాచర్ల గణేష్, కొత్తపల్లి రాయమల్లు, రంజిత్, భూకాల సంతోష్, శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణిలో త్వరలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలకు పెంపు

## - బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 8, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి బొగ్గు గని కార్మికులకు అతి త్వరలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు అమల్లోకి వస్తుందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్(బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎంఎస్ బొగ్గు క్షేత్ర ఇంచార్జ్, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి మంగళవారం ఢిల్లీలో బొగ్గు శాఖ కార్యదర్శి అమృతలాల్ మీనాను కలిసి, గత సిఎంపిఎఫ్ బోర్డు సమావేశంలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలకు పెంచాలని తీసుకున్న నిర్ణయం అమలుకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరగా, అందుకు బొగ్గు శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించి, త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పెద్ద మనసు చాటుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### - నవజాత శిశువు కు పది వేల రూపాయల ఆర్థిక సహాయం

**ఖానాపూర్ టౌన్,ఫిబ్రవరి 08, సూర్య మేజర్ న్యూస్**

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అంబేద్కర్ నగర్ కు చెందిన ఒక నవజాత శిశువు తల్లి మగ్గిడి విజయలక్ష్మి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ను ఎం.ఎల్.ఎ క్యాంప్ కార్యాలయంలో కలిసి శిశువు ఆరోగ్య పరిస్థితి వివరించింది. చికిత్స కోసం డబ్బులు లేవని తెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ ఆరోగ్య పథకాలు అందేలా కృషి చేస్తామని అలాగే సొంతంగా ఆర్థిక సహాయం కూడా అందిస్తామన్నారు. అన్న మాట ప్రకారమే గురువారం రోజు పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఎం.ఎల్.ఎ. అసెంబ్లీ సమావేశాల కోసం హైదరాబాద్ వెళ్లడం తో, పదివేల రూపాయలు ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి యువతి కి అందజేయాలని తెలిపారు. నాయకులు ఆమె ఇంటికి వెళ్లి శిశువును పరామర్శించి డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోనికేని దయనంద్,ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా,పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,అమనుల్లా ఖాన్,3వ వార్డు కౌన్సిలర్ జన్నారపు శంకర్,కంటం రవి,డీలర్ రాజేందర్,శేషాద్రి, రాజేశ్వర్,షేక్ జహీర్,శంకర్ నాయకులు పాల్గొన్నారు